మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 15 మార్చి 2025
పేజీలు : 8

## హెూలీ పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



గద్వాల మేజర్ న్యూస్: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హెూలీ పండుగ వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కి రంగులు పూసి శుభాకాంక్షలు తెలిపిన పట్టణ నాయకులు ఎమ్మెల్యే కూడా రంగులు పుస్తూ మీ జీవితం కూడా అన్ని రంగుల లాగే ఆనందంగా అందంగా రంగులమయం కావాలని కోరుకుంటూ అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

## త్రాగునీటి కోసం ఖాళీ కడవలతో నిరసన



అమరచింత, మేజర్ న్యూస్:అమరచింత మండల పరిధిలోని కిష్టం పల్లి, నందిమల్ల ఎక్స్ రోడ్డు గ్రామాలకు మిషన్ భగీరథ నీరు నిలిచిపోవడంతో తక్షణమే త్రాగునీటి ఎద్దడిని తీర్చాలని కోరుతూ శుక్రవారం మహిళలు, ప్రజలు ఖాళీ కడవలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణంపల్లి, నందిమల్ల ఎక్స్ రోడ్ ప్రజలు ఖాళీ కడవలతో రహదారిపై ధర్నా చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం మోటర్లు కాలిపోవడంతో గత రెండు రోజులుగా తమ గ్రామాలకు త్రాగునీరు అందడం లేదని వారన్నారు. జూరాల ప్రాజెక్టుకు సమీప గ్రామాలుగా ఉన్న తమకు వేసవికి ముందే త్రాగునీటి ఎద్దడి నెలకొనడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు ఆందోళన చెందారు. ఈ ధర్నాలో ఆయా గ్రామాల ప్రజలు మల్లారెడ్డి, హరీష్, వెంకటన్న, పార్వతమ్మ, ఆంజనేయులు, నల్లారెడ్డి , నరసమ్మ, ఆంజనేయులు, కృష్ణమ్మ తదితరులు ఉన్నారు.

# కృష్ణా నదిలో ఆంధ్ర జాలర్ల అక్రమ దందా

▶▶ యథేచ్ఛగా సాగుతున్న మత్స్య దోపిడీ.. ▶▶ స్థానిక మత్స్యకారులకు ఉపాధి కరువు ▶▶ ఏపీ జాలర్లతో అధికారుల కుమ్మక్కు



చిన్నంబావి మేజర్ న్యూస్:కృష్ణానదిలో నిషేధిత అలివి వలలతో బహిరంగంగా చేపల వేట సాగుతున్నా మత్స్యశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు,పోలిసులు పట్టించుకోవడం లేదని. దళారులు కోస్తా ప్రాంతం నుంచి అధిక మొత్తంలో జాలర్లను పిలిపించుకున్నారని. వారు నది ఒడ్డునే గుడారాలు వేసుకుని తిష్టవేశారు. రేయింబవళ్లు వేట సాగిస్తున్నారు. చేప పిల్లల్నీ పట్టి ఒడ్డున ఆరబెట్టి వాటిని ఎండు చేపలుగా మార్చి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. దీనివల్ల నదిలో మత్స్య సంపద తరిగిపోయి తాము జీవనోపాధి కోల్పోవాల్సి వస్తోందని స్థానిక మత్స్యకారులకు వాపోతున్నారు.
శ్రీశైలం బ్యాక్‌వాటర్ ఉన్న నగరకర్నూల్, వనపర్తి జిల్లాల్లో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన జాలర్లతో కుమ్మక్కైన దళారులు అలవి వలలతో మత్స్యసంపదను దోచేస్తున్నారు. నిత్యం స్థానిక పోలీసులు దాడులు చేసి వలలు స్వాధీనం చేసుకొని, కేసులు నమోదు చేస్తున్నా కొద్దిరోజులు స్తబ్ధుగా ఉండి తర్వాత మళ్లీ వేట మొదలుపెడుతున్నారు. స్థానిక మత్స్యకారులకు ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వం ఈ జిల్లాల పరిధిలో ప్రతీ ఏటా నదిలో చేప పిల్లలను వదులుతోంది. నదిలో బ్యాక్‌వాటర్ నీరు తగ్గిపోయే సమయానికి చేపలు మంచి బరువుకు వస్తాయి. దళారులు సముద్రతీర ప్రాంతాల్లో ఉండే జాలర్లను తీసుకువచ్చి అలవి వలలతో వేట దందా సాగిస్తున్నారు. చిన్నంబావి మండల పరిధిలోని వెల్టూరు, చిన్నమారుర్, కలూరు, పెద్దమరూర్, గూడెం,బెక్కెం,గడ్డబస్వాపుర్ గ్రామాల సమీపాన కృష్ణ నది ఒడ్డున ఇతర ప్రాంతాల జాలర్లు సుమారు 10 నుండి 15 గుడారాలు ఏర్పాటు చేసుకుని వీరు రేయింబవళ్లు చేపల వేట కొనసాగిస్తున్నారు. చిన్న ఎండు చేపలకే డిమాండ్ ఎక్కువ సాధారణంగా కృష్ణానదిలో వదిలే చేప పిల్లల్లో బేర్షలు, బట్టగెండె, పొట్టు, మోసు, రకాలు ఉంటాయి. మిగతా 2లో

## హెూలీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి





మక్తల్ మేజర్ న్యూస్ పట్టణ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన హెూలీ సంబరాల్లో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొన్నారు ఈ సందర్భంగా పట్టణానికి చెందిన నాయకులు, యువకులు ఎమ్మెల్యేకి రంగులు అంటించి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే డ్రమ్స్ వాయించి నాయకులను యువకులను అందరినీ ఉత్సహపరిచారు. ఈ హెూలీ సంబరాల్లో పట్టణానికి చెందిన ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నేడు మిడ్జిల్ మండలానికి పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ రాక

మిడ్జిల్ మేజర్ న్యూస్: మిడ్జిల్ మండలంలోని సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభోత్సవానికి మరియు వివిధ గ్రామాల సీసీ రోడ్ల శంకుస్థాపనకు నేడు ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ మధ్యాహ్నం 3 గంటలకు రావడం జరుగుతుంది. కావున రాష్ట్ర పదాధికారులు, జిల్లా పదాధికారులు, మండల పదాధికారులు, వివిధ గ్రామాల ప్రజలు కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనవలసిందిగా ప్రకటనలో భాజప్ప మండల అధ్యక్షులు నరేష్ నాయక్ తెలిపారు.

## చారకొండలో ఘనంగా హెూలీ సంబురాలు



చారకొండ: మేజర్ న్యూస్ ( మార్చి 14 ) మండల కేంద్రంలో మండలపరిధిలోని జూపల్లి, గోకారం, చంద్రాయన్ పల్లి, సిరుసన గండ్ల , శాంతిగూడెం , మర్రిపల్లి తాండ, తిమ్మాయిపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం హెూలీ సంబరాలు అంబరాన్ని తాకాయి. శుక్రవారం తెల్లవారుజాము నుంచే గ్రామాల్లో విదుల్లో యువత బయటకు వచ్చి హెూలీ సంబరాలు చేసుకున్నారు. రంగురంగుల కలర్లతో చారకొండ పట్టణ ప్రజలంతా హెూలీ సంబరాల్లో మునిగి తేలారు. ఆయాగ్రామాల్లో సంబరాల్లో పెద్దలు, చిన్నలు మహిళలు రంగులు చల్లుకుంటు హెూలీ సంబరాలను జరుపుకోని హెూలీ పండుగ అందరిజివితాల్లో రంగులు నింపాలని, అనందమయం కావాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పగడాల మల్లిక, జూలూరు శారద, ప్రసన్న ,శ్రీలత, చిక్కి ,బన్నీ ,మిల్కీ, స్మైలీ, సన్నీ కాలనీ యువకులు తదితరులు ఉన్నారు.

# దాశరథి శత జయంతి ఉత్సవ సన్నాహక సమావేశం





వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ : సాహితీ కళా వేదిక, తెలంగాణ వికాస సమితి సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖకవి ,తెలంగాణ ఉద్యమ కారుడు దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవ సన్నాహక సమావేశం శుక్రవారం వనపర్తి లో జరిగింది. మార్చ్ 29వ తేదీ,సాయంత్రం 4గంటలకు”దాశరథి కృష్ణమాచార్య శత జయంతి వేడుకలు”స్థానిక దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో ప్రధాన వక్తగా కవి,గాయకుడు,శాసనమండలి సభ్యుడు దేశపతి శ్రీనివాస్,సహావక్తగా సుప్రసిద్ధ సాహితీవేత్త డా.కోయి కోటేశ్వర రావు ఇతర సాహితీవేత్తలు హాజరవుతారని తెలిపారు. కవిగా,తొలితరం తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడిగా దాశరథి కృష్ణమాచార్య సాహిత్యం, జీవన ప్రస్థానం గురించి నేటి తరానికి వివరించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన పలువురు సాహితీవేత్తలను సన్మానించనున్నట్లు వారు తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,పలుస శంకర్ గౌడ్,కందూరు నారాయణ రెడ్డి,నాగవరం బాల్ రాం,డా.కె.వీరయ్య, సత్తార్,చిన్నమ్మ థామస్, బైరోజు చంద్ర శేఖర్,బండారు శ్రీనివాస్,డా.తూర్పింటి నరేష్ కుమార్, నందిమళ్ళ రాములు, గంధం రాజు,ఆవుల రమేష్,శ్రీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా హెూలీ వేడుకలు



## జిల్లా కలెక్టర్ హెూలీ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ

నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పోలీసులతో కలిసి హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఎస్పీ క్యాంప్ కార్యాలయం నుండి సాయుధ పోలీసులతో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బంగ్లాకు స్వయంగా వెళ్లి కలెక్టర్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలీస్ అధికారులకు సిబ్బందికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచారు. అనంతరం ఎస్పి కార్యాలయానికి చేరుకొని ఎస్పీ గారు పోలీస్ సిబ్బందితో కలిసి ఆనందోత్సవాలతో నృత్యాలు చేస్తూ, పోడి రంగులు చల్లుతూ సందడి చేశారు. అనంతరం జిల్లా ప్రజలకు, పోలీసులకు హెూలీ పంగడ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... హెూలీ పండుగ ప్రజలందరి జీవితాల్లో సంతోషాన్ని నింపి రంగుల మాయం చేయాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు. మరియు ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని కోరారు. ఈ సంబరాల్లో ఆర్ ఐ నరసింహ, ఆర్ ఎస్ ఐ శివ శంకర్, ఎస్ఐ లు నరేష్, రమేష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హెూలీ సంబరాలు



మిడ్జిల్ మేజర్ న్యూస్ :మిడ్జిల్ మండల కేంద్ర పరిధిలో హెూలీ పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. యువతి యువకులు రంగులు చల్లుకుంటూ గ్రామంలో ఊరేగింపు వెళ్లి ఎంతో ఆనందించారు. ప్రత్యేకంగా మిడ్జిల్ లో వ్యాపార సంఘం తరఫున హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు. యువతి యువకులు , ముస్లిం సోదరులు కూడా కలిసి హెూలీ లో పాల్గొన్నారు.

# గ్రామాలలో హెూలీ సందడి



మద్దూరు మేజర్ న్యూస్ :ఉమ్మడి మద్దూరు మండల కేంద్రంలో గ్రామాలలో యువత పెద్దలు హెూలీ పండుగతో రంగుల్లో మునిగి తేలారు ఉత్సాహంగా గంతులేశారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందం లో మునిగితేలారు. నిడ్జింత గ్రామంలో యువకులు డప్పుతో విది వీధి తిరుగుతూ డాన్స్ చేశారు, కొత్తపల్లి లో ఉపది కూలీలు ఒకరికికొకరు రంగులు పుసుకున్నారు

# యువత క్రీడల్లో రాణించాలి

## - క్రీడలతోనే మానసిక ఉల్లాసం - ఎస్సై రామ్ లాల్ నాయక్



చిన్న చింతకుంట, మేజర్ న్యూస్, నేటి యువత గ్రామీణ క్రీడల్లో రాణించాలని స్థానిక ఎస్సై రామ్ లాల్ నాయక్ తెలిపారు. మండలంలోని కురుమూర్తి గ్రామంలో వీర హనుమాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి స్మారకార్థం నిర్వహించిన ఉమ్మడి జిల్లా కబడ్డీ పోటీలను గురువారం మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి. ఉమ్మడి జిల్లా కబడ్డీ పోటీలలో మొదటి బహుమతి మూలమల్ల, రెండవ బహుమతి మక్తల్, మూడవ బహుమతి కురుమూర్తి, నాలుగవ బహుమతి పివిఆర్ క్లబ్ విజయం సాధించాయి. కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు స్థానిక ఎస్సై రామ్ లాల్ నాయక్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు. ఓటమికి కృంగిపోకుండా సాధనతో విజయం సాధించవచ్చని ఆయన సూచించారు. క్రీడాకారులలో ఐకమత్యాన్ని పెంపొందించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భాస్కర్ గౌడ్, రాజు నాయుడు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు మోహన్ ,తిరుపతి గౌడ్, రాములు, కబడ్డీ కోచ్ మల్లేష్, గ్రామస్తులు బలరాం, బాలస్వామి, మినీ గే బలరాం, కోట్ల అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణానదిలో ఆంధ్ర జాలర్ల అక్రమ దందా





**మొదటిపేజీ తరువాయి...** వీటిని ఔషధాలు, కాస్మోటిక్స్‌లో ఉపయోగిస్తారు. ఒక్కసారి అలవి వల నదిలో వేస్తే సుమారు 10 క్వింటాళ్ల వరకు చేపలు, చేపపిల్లలు వలకు చిక్కుతాయి. ఇందులో సగం వరకు చిన్నపిల్లలే ఉంటాయి. వాటిని నది ఒడ్డున ఆరబెట్టి పుట్టీల ద్వారా కర్నూలు నుంచి రవాణా చేస్తారు. ఈ దందాను స్థానిక మత్స్యకారులెవరైనా అడ్డుకునే ప్రయత్నం చేసినా పట్టించుకోవటం లేదని వాపోతున్నారు అధికారులు దాడులు చేస్తేనే మత్స్యసంపద పెరిగే అవకాశం ఉంటుందని స్థానిక మత్స్యకారులు మొరపెట్టుకున్నారు. దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నాం

కృష్ణానదిలో అలవి వలలో వేటపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నామని. ఇటీవల రెండు మూడు కేసులు నమోదు చేశామని స్థానిక ఎస్సై జగన్ మోహన్ తెలిపారు.

# ముస్లింలకు ఇఫ్తార్ విందు





మద్దూరు మేజర్ న్యూస్ :కొత్తపల్లి మండలం భునీడ్ గ్రామంలోపవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే మహిందర్ రెడ్డి శుక్రవారం స్థానిక జా మే మస్జిద్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు విందుకు గ్రామంలోని ముస్లింలు హాజరయ్యారు. అనంతరం పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని మత సమరష్యాలు లేకుండా కలిసిమెలిసి ఉండాలన్నారు కార్య క్రమంలో సవారి శ్రీనివాస్, ఎస్ శ్రీనివాస్ యాదవ్, నరహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాలతో,ఆర్థిక సాయం.



రాజాపూర్ మేజర్ న్యూస్ :దోండ్లపల్లి గ్రామంలో కురువ యాదయ్య(33)అనారోగ్యంతో మరణించారు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్,ఎమ్మెల్యే ఆదేశాలతో అంత్యక్రియల ఖర్చులకు,4 వేలు రూ,కార్యకర్తల ద్వారా అందించారు.

# తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జులకల్



గద్వాల మేజర్ న్యూస్: జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జులకల్ మధు అలాగే జమ్మిచెడు కార్తీక్ మాట్లాడుతూ..జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామపంచాయతీ వర్కర్స్ దాదాపుగాగత మూడు నెలల నుంచి నాలుగు నెలల దాకా పెండింగ్ లో ఉన్న జీతాలను విడుదల చేయాలనిఅలాగే ప్రభుత్వం ప్రకటించినటువంటి ప్రతినెల 5వ తేదీ లోపు జీతాలు ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు నేరుగా వారి అకౌంట్లో డబ్బులు జమ చేయాలని గ్రామపంచాయతీ వర్కర్లకు కనీస వేతనం 19వేల రూపాయలైనా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.అలాగే మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 17వ తారీకు రోజు అనగా సోమవారం నాడు కలెక్టర్ రేట్ ముట్టడికి జిల్లా కమిటీ సభ్యులు నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా నాయకులు పచ్చర్ల తిమ్మప్ప ,బజారమ్మ, రాముడు, తిమ్మన్న, భాస్కర్, సుధాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

## నేటి తల్లిదండ్రుల - ఉపాధ్యాయ సమావేశాలు విద్యార్థుల విద్యా ప్రమాణాల అభ్యున్నతికి బాటలు వేసేలా ఉండాలి : డిఇఓ రమేష్ కుమార్

నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే తల్లిదండ్రుల,ఉపాధ్యాయ సమావేశాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఇల్లు మరియు పాఠశాల జీవితాన్ని అనుసంధానించే కీలకమైన వారధిగా నిలిచేలా పేరెంట్స్- టీచర్స్ సమావేశాలను అన్ని పాఠశాలల్లో నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రయోజనం చేకూర్చే సహకార భాగస్వామ్యాన్ని పెంపొందించే విధంగా ప్రతి పాఠశాలల్లో ఈనెల 15వ తేదీ శనివారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలను విధిగా నిర్వర్తించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై తల్లిదండ్రులతో చర్చించి, విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు తల్లిదండ్రులకు సలహాలను సూచనలను అందజేయాలని, వారి సలహాలు సూచనలను స్వీకరించాలని డిఇఓ రమేష్ కుమార్ సూచించారు.అదేవిధంగా పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో విధిగా చర్చించి, విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు విధిగా సమయానికి హాజరయ్యేలా, పరీక్షల రోజుల్లో దినచర్య కార్యక్రమాలను తల్లిదండ్రులకు సూచించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలోనే హాల్ టికెట్లను అందజేసిన పదో తరగతికి హాజరయ్యే విద్యార్థుల భయందోళనలకు గురి కాకుండా పరీక్షలకు ఎలా హాజరైతే పరీక్షలు సజావుగా రాయగలరు ఆ విధమైన అవగాహన తల్లిదండ్రుల సమక్షంలో చేపట్టాలని సూచించారు.



వంటిపూటబడుల నిర్వహణలో సమయపాలన విధిగా పాటించాలని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలను పాటించి అందించాలని, మండల విద్యాధికారులు తమ మండల పరిధిలోని పాఠశాలలను విధిగా సందర్శించి, పాఠశాలల సమయపాలనతో కొనసాగేలా పర్యవేక్షించాలని డిఇఓ రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## భగత్ సింగ్ వర్థంతి గోడపత్రికల విడుదల ఏఐవైఎఫ్




వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :వనపర్తి లో మార్చి 23న భగత్ సింగ్ 94 వర్ధంతి నేపథ్యంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వనపర్తి ఆఫీస్ వద్ద భగత్ సింగ్ వర్ధంతి గోడ పత్రికలను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్ మాట్లాడారు.దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ రాజ్గురు సుఖ్దేవ్ తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యజించారన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అని గర్జించిన భగత్ సింగ్ దేశ ప్రజల కోసం ఉరికొయ్యను ముద్దాడారని, ఆయన ఆశయ స్ఫూర్తితో సమాజ మార్పు కోసం కృషి చేయాలన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా పోటీలు, సెమినార్లు, చెకుముకి టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తున్నారన్నారు. యువత డ్రగ్స్ మత్తుపదార్థాలకు బానిసలు కావద్దని, రాజకీయ నేతల స్వార్థ రాజకీయాల వలలో పడవద్దన్నారు. తాగుడు, మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు బానిసలను చేస్తున్నారన్నారు. దేశ ప్రగతి కోసం, అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం పోరాడాలన్నారు. మార్చి 23న జరిగే భగత్ సింగ్ వర్ధంతి ఉత్సవాల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా ఇన్చార్జి రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విష్ణు, చందు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, వనపర్తి డివిజన్ కార్యదర్శి వంశీ, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మదాబాద్ ఇంటర్ కళాశాలకు కొత్త అధ్యాపకులు

మహమ్మదాబాద్ మెజర్ న్యూస్ :మహమ్మదాబాద్ లో కొత్తగా మంజూరైన ఇంటర్ కళాశాలకు కొత్త అధ్యాపకులను ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ రాఘవేందర్ తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నూతనంగా 8 మంది అధ్యాపకులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఇంగ్లీష్.హిందీ. గణితం . వృక్షశాస్త్రం. జంతు శాస్త్రం. చరిత్ర సబ్జెక్టులకు. సంబంధించిన అధ్యాపకులను కేటాయించినట్లు ఆయన తెలిపారు. అందుకు చుట్టూ ఉన్న మండలాల విద్యార్థులు కళాశాలలో చేరి తమ భవిష్యత్తుక. బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. వచ్చే సంవత్సరం10 పాస్ అయిన విద్యార్థులు అడ్మిషన్ చేసుకోవాలని సూచించారు.

# మండలంలో హెూలీ సంబరాలు



వంగూరు మేజర్ న్యూస్. మండలంలో శుక్రవారం హెూలీ సంబరాలను యువకులు చిన్నారులతో పాటు మహిళలు సంతోషంగా జరుపుకున్నారు. పురవీధుల గుండా తిరుగుతూ రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ హెూలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కులమతాలకతీతంగా ఒకరికొకరు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నా రు. గురువారం రాత్రి మండల కేంద్రంలో గ్రామస్తులు కామ దహన కార్యక్రమం నిర్వహించారు.

# పదర లో ఘనంగా హెూలీ వేడుకలు



పదర, మేజర్ న్యూస్, పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో శుక్రవారం నాడు ప్రజలు హెూలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, హెూలీ వేడుకల సందర్భంగా గురువారం రాత్రి కాముని దహనం నిర్వహించి శుక్రవారం నాడు ఒకరికొకరు రంగులు చల్లుకొని ఆనంద ఉత్సవాలతో జరుపుకున్నారు.

# ఘనంగా హెూలీ వేడుకలు

వెల్దండ. మేజర్ న్యూస్. మండల కేంద్రం తోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో హెూలీ వేడుకలను శుక్రవారం జరుపుకున్నారు ఈ సందర్భంగా చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ. డీజే పాటలతో యువత నృత్యాలు చేసుకుంటూ హెూలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాలలోని యువకులు. మహిళలు. చిన్నారులు. పాల్గొన్నారు

# మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

గోపాలపేట మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని గ్రామ శివారు వాగులో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా సమాచారం మేరకు మూడు ట్రాక్టర్లు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వాగులో నుంచి ప్రభుత్వ అనుమతులు లేకుండా జెసిపి ద్వారా గ్రామాలకు తరలిస్తున్న గోపాల్పేటకు చెందిన కొమ్ము పుల్లయ్య మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని పంచనామా చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

# ఆనందోత్సవాలతో హెూలీ వేడుకలు





అమరచింత, మేజర్ న్యూస్: హెూలీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం అమరచింత మండలం లోని గ్రామాలలో యువతీ, యువకులు, పిల్ల లందరూ హెూలీ సంబరాలు ఆనంద ఉత్సవాలతో జరుపుకున్నారు. అలాగే అమరచింత మున్సిపాలిటీలో యువతీ యువకులు, పిల్లలు రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల పరిధిలోని పామిరెడ్డి పల్లె, కొంకనివాని పల్లె, మస్తీపూర్, ధర్మాపూర్, నాగల్ కడుమూరు, సింగంపేట, నందిమల్ల పలు గ్రామాలలో ప్రజలు హెూలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

# అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

నవాబుపేట్ మేజర్ న్యూస్:అప్పుల బాధతో మనస్థాపం చెందిన యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసుల కథనం మేరకు లింగంపల్లి గ్రామానికి చెందిన కొంగల బాలరాజు(25)వృత్తి డ్రైవర్,కుటుంబ అవసరాల కోసం గ్రామంలో కొంతమంది వ్యక్తుల దగ్గర అప్పులు చేసి,తీర్చని కారణంగా మనస్థాపానికి గురైన బాలరాజు ఈనెల 13వ,తేదీన రాత్రి7:30గంటలకు తాను నడుపుతున్న బొలెరా వాహనానికి ఊరు బయట ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు,బాలరాజు తల్లి యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని,దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి



రాజాపూర్ మేజర్ న్యూస్ :దొండ్లపల్లి గ్రామ పంచాయతీలో కుర్వ యాదయ్య (36)అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూ, ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

# సామాజిక ఐక్యతకు ప్రతీక హోలీ పండుగ...

- జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హోలీ రంగులు పూసుకుని, ఘనంగా హోళీ వేడుకలు...
- ఉద్యోగులు జర్నలిస్టులతో కలిసి సరదాగా హోలీ ఆడిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్...







వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ : అందరూ ఐక్యంగా ఎలాంటి తారతమ్య వయో భేదం లేకుండా ఆనందంగా జరుపుకునే సంబరం హోలీ అని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయముకు చేరుకున్న అధికారులు సిబ్బంది ముందుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కు అధికారులు, సిబ్బంది రంగులు పూయడంతో ప్రారంభమైన హోలీ సంబురాల్లో ఎస్పీ తో పాటు డీఎస్పీలు,సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, సిబ్బంది సైతం తమ స్థాయిలను మరిచి హోలీ సంబురాల్లో మునిగితేలారు. హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుపోవడంతో పాటు ఎస్పీ ని అధికారులు సిబ్బంది వారి భుజాలపై ఎత్తికొని పోలీసులు కేరింతతో . పండుగ వేళ సిబ్బందికి రంగులు రాసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

హోలీ సంబురాలలో జిల్లాలోని పాత్రికేయులు మరియు సాహితి కళావేదిక ప్రతినిధులు పోలీసు కార్యాలయానికి చేరుకోని ఎస్పీ గారు పరస్పర ఇరువురు రంగులు పూసుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి రంగులతో సామాజిక ఐక్యతతో ఆనందాన్నివ్యక్తపరిచే పండుగగా ఆయన అభివర్ణించారు.ఇలా కలసి మెలసి ఆడటం వల్ల అందరికీ తమ బాల్యం గుర్తు వస్తుందని తన చిన్ననాటి విషయాలను కూడా ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. ఉట్టి కొట్టడం లాంటి ఒక వేడుకను నిర్వహించి అందులో విజేత అయిన కు ఐదు వేల రూపాయల నగదు బహుమతి ని ఎస్పీ రావుల గిరిధర్ అందజేశారు.ఇక ఈ హోలీ పండుగ సందర్భంగా వనపర్తి జిల్లాల్లో ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటం పోలీసుల బాధ్యత.కాబట్టి కొంతమంది పోలీసులు మాత్రమే ఈ హోలీ ఉత్సవాలను జరుపుకుంటున్నామని అన్నారు. మిగతా పోలీసులు మొత్తం కూడా హోలీ పండుగ రోజు శాంతి భద్రతలు లోపించకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటులో నిమగ్నమై ఉన్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు ఎస్పీ, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి సిఐ, కృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, ఎస్సైలు, జర్నలిస్టులు, కే, రవిశంకర్, రాజు, ప్రశాంత్, విజయ్, మన్యం, భాస్కర్, రవికాంత్, ఆంజనేయులు, దినేష్, మల్లికార్జున్, ఉపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్, బైరోజు చంద్రశేఖర్, శ్రీనివాస్ రావు, పోలీసు సిబ్బంది, అధిక సంఖ్యలో హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన హోలీ సంబరాలు



కల్వకుర్తి మేజర్ న్యూస్ : కల్వకుర్తి పట్టణంలో హోలీ సంబరాలు అంబారానంటాయి. శుక్రవారం హోలీ పండుగ ను పురస్కరించుకుని తెల్లవారుజామునుండే చిన్నారులు, మహిళలు చిన్న పెద్ద అనే తేడా లేకుండా హోలీ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు కలర్లు జల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు, మహిళలు ఆయా కాలనీలలో డీజే బాక్స్ లు పెట్టుకుని బతుకమ్మ ఆడుకుంటూ ఆనందోత్సవంతో హోలీ పండుగను జరుపుకున్నారు, అదేవిధంగా వివిధ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి హోలీ పండుగ ను జరుపుకున్నారు, రంగురంగుల కలర్లతో పట్టణ ప్రజలంతా హోలీ సంబరాల్లో మునిగి తేలారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీలో చిన్నారులు శ్రీ మహర్ష సాగర్, నయన్ మహర్ష సాగర్, మిల్కీ, డుమ్మీ, జస్వంత్, అభి, తదితరులు ఉన్నారు.

## 16న మెగా ఉచిత వైద్య శిబిరం



గోపాలపేట మేజర్ న్యూస్ :గోపాలపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 16న (ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడునని నేషనల్ హెడ్ ఏఐపిసి డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి తెలిపారు ఈ ప్రాంత వాసి ప్రముఖ వైద్యుడు కీర్తిశేషులు మాధవరెడ్డి జ్ఞాపకార్థం ఉచిత వైద్యం నిర్వహించబడునని ఉమ్మడి మండలాల గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు దాదాపు 14 వైద్య విభాగాలకు చెందిన డాక్టర్లు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు చెవి ముక్కు చర్మవ్యాధి గుండె కంటి వైద్యం జర్నల్ ఫిజీషియన్ జర్నల్ సర్జన్ చిన్న పిల్లల డాక్టర్ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు

## ఊరు వాడ హోలీ సంబరాలు



చూడ మేజర్ న్యూస్ ( 14): అచ్చంపేట పట్టణంలో శుక్రవారం హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. పిల్లలు, పెద్దలు, మహిళలు సైతం ప్రధాన వీధుల గుండా హోలీ రంగులు చల్లుకుంటు హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని బొడ్రాయి సమీపంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్ హోలీ సంబరాలు పాల్గొన్నారు. రంగులు పూసుకుంటూ ఒకరినొకరు హోలీ వేడుకలను ఆనంద ఉత్సవాల మధ్యన నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## నర్సింగ్ తాండాలో హోలీ సంబురాలు



రాజాపూర్ మేజర్ న్యూస్ : నర్సింగ్ నాయక్ తాండ గ్రామపంచాయి.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



అడ్డాకుల, మేజర్ న్యూస్:అడ్డాకుల మండల పరిధిలోని కందూరు కు చెందిన జలనీల ఈశ్వరమ్మ అనారోగ్యం తో బాధపడుతూ శుక్రవారం చనిపోవడంతో బీజేపీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ ఆమె మృతికి సంతాపం తెలుపుతూ అంత్యక్రియల కోసం రూ. 5000లు స్థానిక నాయకుల ద్వారా పంపారు. స్థానిక నాయకులు మాజీ ఉపసర్పంచ్ కటారం శంకర్, జలనీల రాకేష్, స్టార్ శ్రీనివాసులు, కృష్ణయ్య, నాగరాజు, శ్రీను, నాగమణి, నీలమ్మలు మృత దేహానికి నివాళి అర్పించి బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు.

## అడ్డాకులలో ఘనంగా హోలీ వేడుకలు



అడ్డాకుల, మేజర్ న్యూస్: అడ్డాకుల మండలంలో శుక్రవారం హోలీ వేడుకలను యువకులు మహిళలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో రంగులతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు సమూహాలుగా ఇంటింటికి వెళ్లి హోలీ కట్నాలను అడిగి తీసుకున్నారు. మండల పరిధిలోని పొన్నకల్ లో హోలీ వేడుకల్లో పలు పార్టీల నాయకులు పాల్గొని యువకులను ఉత్సహపరిచారు.

## ఘనంగా హోలీ సంబరాలు





మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :హోలీ పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. యువతి యువకులు రంగులు చల్లుకుంటూ గ్రామంలో ఊరేగింపు వెళ్లి ఎంతో ఆనందించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు. యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన గడ్డంపల్లి వాసి మద్దెల అరుణ



నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ కృషి, పట్టుదల అంకితభావం ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి మండలం, గడ్డంపల్లి గ్రామానికి చెందిన మద్దెల పుల్లయ్య, బాలమ్మ దంపతుల కుమార్తె మద్దెల అరుణ నిరూపించారు. తల్లిదండ్రులు నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందినవారు వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు.పిల్లల్ని చదివించే స్తోమత లేక ప్రభుత్వ బడులలో చేర్పించారు. అరుణకి పెళ్లి అయి కుమారుడు ఒక కూతురు ఉన్నారు. -విద్యాభ్యాసం 1 తరగతి నుండి 5వ తరగతి వరకు గడ్డంపల్లి ప్రాథమిక పాఠశాలలో పూర్తి చేశారు. గురుకులంలో ఎంట్రన్స్ రాయగా మన్ననూర్ %ఋాకౌ=జుxూ% లో ఆరో తరగతి సీటు సాధించి 12 వరకు అక్కడే చదివారు.డిగ్రీ కోటి ఉమెన్స్ కాలేజీలో పూర్తి చేశారు. ఆ తర్వాత ఎంట్రెన్స్ రాసి ఎమ్మెస్సీ ఫిజిక్స్ లో ఉస్మానియా యూనివర్సిటీలో సీటు సాధించారు. %వీ.ంఎ జూష్త్రఎంఱఎం% ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. చిన్నప్పటినుండి చదివే తన లక్ష్యంగా, మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు.-ప్రభుత్వ ఉద్యోగాలు 1. %దీ.జ% వెల్ఫేర్ లో %ు+ు% ఫిజిక్స్ లో చేరి వర్గల్లో విధులు నిర్వహించారు.2. గురుకులంలో %ఞూ% ఉద్యోగం సాధించి సూర్యాపేటలో విధులు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారు 3. ఇప్పుడు ప్రభుత్వ లెక్చరర్ గా గవర్నమెంట్ %+ఱతీశ్రీం% జూనియర్ కాలేజ్ నాగర్ కర్నూల్ లో ఉద్యోగం సాధించారు.తన తల్లిదండ్రులు చాలా కష్టపడి చదివిపించారని, మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం తనకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.నిరుపేద కుటుంబానికి చెందిన మద్దెల అరుణ మహిళలకు, నిరుద్యోగ యువతకు ఆదర్శంగా నిలిచారు. వివిధ జిల్లాల నుండి ఉద్యోగస్తులు,విద్యార్థులు, స్నేహితులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## కారల్ మార్క్స్ వర్ధంతి నివాళులు



పాలమూరు మేజర్ న్యూస్ :కారల్ మార్క్స్ 142 వ వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కారల్ మార్క్స్ చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్, ఎన్. కురుమూర్తి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్ ప్రసంగిస్తూ కారల్ మార్క్స్ 1818 మే 5న జర్మనీ దేశంలో ట్రైర్ పట్టణంలో జన్మించారని తెలిపారు. అయన రూపొందించిన కమ్యూనిస్టు ప్రణాళిక, దాస్ క్యాపిటల్ పెట్టుబడి గ్రంథాలు ప్రపంచ పెట్టుబడిదారులను ఉలిక్కి పడేలా చేశాయన్నారు. చలన సూత్రాల ఆధారంగా మార్చడమే కమ్యూనిస్టు కార్యాచరణను ప్రపంచానికి కారల్ మార్క్స్ అందించారని కొనియాడారు. ఆయన సిధాంతం ఆధారంగా 1871లో కార్మిక వర్గం ప్రభుత్వం ఏర్పాటయిందన్నారు. అనుభవాలను అధ్యయనం చేసి మార్క్సిజాన్ని అవ పోసన పట్టిన వి. ఐ. లెనిన్ మార్క్సిజం నిర్దిష్ట పరిస్థితిలకు నిర్దిష్టంగా అధ్యయనం చేసి రష్యా లో 1917లో శాస్త్రీయ సోషలిజం సాధించారని పేర్కొన్నారు.మార్క్స్ మరణించి 142 ఏళ్ళయినా ప్రపంచమంతా కారల్ మార్క్స్ సిద్ధాంతాలను అధ్యయనం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బి చంద్రకాంత్, కే ప్రశాంత్, వీరాంజనేయులు, ఖమర్ అలీ, భరత్, నందు, ప్రవీణ్ , భాస్కర్ పాల్గొన్నారు.

## రంగుల మహోత్సవం...హోలీ వేడుకలు

### రంగులతో తడిసి ముద్దయిన చిన్నారులు



నర్వ మేజర్ న్యూస్:నర్వ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం రోజు హోలీ పండుగ సందర్భంగా ప్రజలు, చిన్నారులు ఎంతో ఉత్సవంతో రంగులు చల్లుతూ ఆనంద వ్యక్తం చేశారు. నర్వ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలు కల్వాల్, సిపూర్, రాయికోడు, పాతర్ చెడు, జంగం రెడ్డిపల్లి, యాంకి, పెదకడుమూరు, లంకాల, తదితర గ్రామాలలో రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన ఈ హోలీ పండుగ సందర్భంగా ప్రజలు తమ స్నేహితులు, మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి రంగులతో ఎంతో ఉత్సవంతో ఆడుకున్నారు.సంవత్సరానికి ఒకసారి వచ్చే ఈ రంగోలి పండగ చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఆనందంతో రంగులు ఒకరిపై ఒకరు చల్లుకుంటూ గల్లి గల్లి లో రంగులు పులుసు కొని ఎంతో ఆనందంతో కేరింతలు వేశారు.ఈ హోలీ పండుగ సందర్భంగా తమ స్నేహితులకు, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు

## నారాయణపేటలో న్యాయవాదుల హోలీ సయ్యాట



నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:లి న్యాయవాదులు జిల్లా కోర్టు ఆవరణలో రంగోలి సయ్యాటలు అత్యుత్సాహంగా జరుపుకున్నారు, బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దామోదర్ గౌడ్, చెన్నారెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులందరూ కోర్టు దగ్గర గుమ్మడి రంగుల సయ్యాట జరుపుకుని కోర్టుకు రాని న్యాయవాదుల ఇల్ల దగ్గరికి వెళ్లి మరి హోలీ ఆటలోకి వారిని కూడా దింపారు. ఈ హోలీలో కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్పమాజీ ఏజీపీ సతీష్ గౌడ్ ఉపాధ్యక్షుడు నందు నామాజీ ఏజీపీ భీమిరెడ్డి డిఫెన్స్ చీఫ్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్ న్యాయవాదులు కురుమన్న గౌడ్ %జూ%.నర్సింలు యాదవ్ కృష్ణ గౌడ్ వినోద్, యశ్వంత్ నామాజీ,చామకూర శ్రీకాంత్ రవికుమార్ అన్వేష్ తదితరులు పాల్గొని హంగామా చేశారు.

## మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు



మదనాపురం మేజర్ న్యూస్ :మదనాపురం మండలం రామన్ పాడు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాములు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన పార్థివ దేహము పై పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మేన్ పల్లెపాగా ప్రశాంత్ , చర్లపల్లి మాజి సర్పంచ్ శేఖర్ రెడ్డి ,మదనాపురం మండల సినియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డె కృష్ణ, మహాదేవన్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు ఖదీర్, సాయిబాబా, అంజాద్ అలీ,పాషా, తదితరులు పాల్గొన్నారు.

## జూపల్లిలో మొల్లమాంబ జయంతి వేడుకలు

చారకొండ: మేజర్ న్యూస్ ( మార్చి 14 ) మండలంలోని జూపల్లిలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తొలి కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతకముందు జూపల్లి ప్రధాన రహదారి గుండా మొల్లమాంబ చిత్రపటాన్ని ఊరేగించారు. ఈసందర్భంగా శాలివాహన సంఘం సభ్యులు మాట్లాడుతూ రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులో మొల్లమాంబ రచించిందని కొనియాడారు. కార్యక్రమంలో శాలివాహనసంఘం నాయకులు మాడుగుల బాలస్వామి, గోపాల్, హుసేన్, జంగయ్య, ఆంజనేయులు, నరేష్, మహేష్, జంగయ్య, కృష్ణయ్య పాల్గన్నారు.

## శ్రీ పాండురంగ స్వామి ఆలయంలో...ఘనంగా పౌర్ణమి సేవ



ఆత్మకూర్, మేజర్ న్యూస్: ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలోని శ్రీ పాండురంగ స్వామి దేవాలయంలో శుక్రవారం పౌర్ణమి సందర్భంగా భజన సేవ కనుల పండువలా జరిగింది. తెల్లవారుజామున ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం... రాత్రి వరకు భజన కార్యక్రమాలు కొనసాగించారు. ఈ సందర్భంగా స్వామివారికి మంగళనీరాజనాలు పలికారు. కాగా ఈ రోజు నుంచి నెల రోజులపాటు ఆలయంలో ప్రత్యేక పౌర్ణమి సేవ, భజన కార్యక్రమాలు కొనసాగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ జోషి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ పాండురంగ స్వామి దేవస్థానం అధ్యక్షులు అధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి, కుమ్మరి శేఖర్, బొడ్డు భీమన్న, వినయకుమార్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, గడ్డం భీమన్న, సాకె సహదేవ్,ఆనంద్ గౌడ్, గేల సత్తిరెడ్డి, భగవంతు రెడ్డి, వెంకట్ రెడ్డి, వడ్ల రుద్రయ్య, సునంద్ గౌడ్, పాకనాటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆత్మకూర్‌లో ఘనంగా హోలీ వేడుకలు



ఆత్మకూర్, మేజర్ న్యూస్: ఆత్మకూర్ మండలంలో శుక్రవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రధాన కూడళ్లలో డీజే సౌండ్ సిస్టం ఏర్పాటు చేసి నృత్యాలు చేశారు. ఇక చిన్నారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున హోలీ వేడుకలు జరుపుకొని సంతోషం వ్యక్తం చేశారు. యువకులు డప్పు చప్పుళ్లతో వీధుల్లో తిరుగుతూ హోలీ వేడుకలు నిర్వహించారు. హోలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు

## కడుకుంట్ల గ్రామంలో ఘనంగా హోలీ సంబరాలు



వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :మండల పరిధిలోని కడుకుంట్ల గ్రామంలో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. హోలీ సందర్భంగా గ్రామంలోని యువకులు మోదుగ పువ్వులతో ప్రత్యేకంగా రంగులు తయారుచేసి వాటితో హోలీ జరుపుకున్నట్లు యువకులు తెలిపారు. గ్రామంలోని చిన్న పెద్ద మహిళలు అందరూ రంగులు చల్లుకుని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య గౌడ్, విష్ణు, రాఘవేందర్, సురేష్, అల్లన్న, వంశీధర్ రెడ్డి, చిన్నారెడ్డి, శ్రీనివాసులు గౌడ్, వెంకటేష్, శివన్న గ్రామ యువకులు మహిళలు పాల్గొన్నారు.

# వనపర్తి సిఐటియు జిల్లా కార్యాలయంలో కారల్ మార్క్స్‌కు ఘన నివాళి..




వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మార్చి 14న కారల్ మార్క్స్ 142 వ వర్ధంతి సభ సిఐటియు జిల్లా కార్యాలయంలో సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం. పరమేశ్వర చారి అధ్యక్షత వహించారు. కారల్ మార్క్స్ చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి. జబ్బార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం నాయకులు కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్ . డి. జబ్బార్ ప్రసంగిస్తూ కారల్ మార్క్స్ 1818 మే 5న జర్మనీ దేశంలో ట్రైర్ పట్టణంలో జన్మించి 18 23 మార్చి 14న మరణించారు . నేటికీ కారల్ మార్క్స్

మరణించి 142 సంవత్సరాలు అవుతుంది . కారల్ మార్క్స్ రచనలు 1848 లో కమ్యూనిస్టు ప్రణాళిక, 1867 లో దాస్ క్యాపిటల్ పెట్టుబడి గ్రంథాలు ప్రపంచ పెట్టుబడిదారులను ఉలిక్కి పడేలా చేశాయి. కమ్యూనిస్టు ప్రణాళిక 1848లో ఫిబ్రవరి 21న మొట్టమొదటిసారిగా విడుదలైంది. నాటి నుండి నేటి వరకు కేవలం 177 సంవత్సరాలయింది. ఈ కాలంలో కారల్ మార్క్స్ ప్రపంచాన్ని పరిపరి విధాలుగా తత్వవేత్తలు వ్యాఖ్యానించారు, విశ్లేషించారు. కానీ దానిని చలన సూత్రాల ఆధారంగా మార్చడమే కమ్యూనిస్టుల పని అని కార్యాచరణను ప్రపంచానికి కారల్ మార్క్స్ అందించడం జరిగింది. దాంతో మొట్టమొదటిసారిగా 1871లో కార్మిక వర్గం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 72 రోజులకు పెట్టుబడిదారీ వర్గం అనేక కుట్రలతో కూలదోచింది. దాని అనుభవాలను అధ్యయనం చేసి మార్క్సిజాన్ని అవ పోసన పట్టిన వి. ఐ. లెనిన్ మార్క్సిజం నిర్దిష్ట పరిస్థితిలకు నిర్దిష్టంగా అధ్యయనం చేసి రష్యా లో 1917లో శాస్త్రీయ సోషలిజం సాధించారు. అక్టోబర్ విప్లవం జయప్రదం అయింది. 19 90లో రష్యాలో సోషలిజం కూలిపోయింది. దాంతో సిద్ధాంతాలకు కాలం చెల్లిందని మిగిలింది పెట్టుబడిదారి సమాజమే చివరి దశ అని బూర్జువా మేధావులు, పెట్టుబడిదారులు సంబరపడ్డారు. కానీ 18 సంవత్సరాల కాలంలోనే 2008లో పెట్టుబడిదారీ సమాజం ఆర్థిక సంక్షోభంతో కుదేలైంది. నాటినుండి నేటి వరకు పెట్టుబడిదారీ సమాజాలు ప్రపంచమంతా ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్నాయి. నిరుద్యోగం పెరిగింది. ప్రపంచమంతా దారిద్ర్యము, ఆకలి చావులు, ఆత్మహత్యలు, ఆర్థిక అసమానతలు తీవ్రమైన దోపిడీకి వ్యతిరేకంగా ప్రపంచమంతా అనేక తిరుగుబాట్లు జరుగుతున్నాయి. మార్క్సిజం ఆధారంగా ఏర్పడ్డ దేశాలు చైనా, క్యూబా, వియత్నాం, ఉత్తరకొరియా, లావోస్ దేశాల్లో ఆర్థిక సంక్షోభం నుండి తట్టుకొని స్థిరంగా అభివృద్ధి చెందుతున్నాయి. అమెరికా సామ్రాజ్యవాదానికి – చైనా సోషలిజం కు మధ్య వైరుధ్యం తీవ్ర రూపం దాలుస్తున్నది. లాటిన్ అమెరికా దేశాల్లో దాదాపు పది దేశాల్లో ఎర్రజెండా ఎన్నికల ద్వారా గెలిచి రెపరెపలాడుతుంది. ఇటీవల కాలంలో శ్రీలంక లో 2024 నవంబర్ లో ఎన్నికలు జరగగా మూడు శాతం ఓట్లు, మూడు సీట్లు ఉన్నా కమ్యూనిస్టులు 159 ఎంపీ సీట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. దేశ అధ్యక్షుడుగా ఎన్నికల్లో కమ్యూనిస్టు నాయకులు దిశ నాయ కె గెలిచారు. భారత దేశంలో సిపిఎం ఆధ్వర్యంలో కేరళ రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా అందరికి విద్య, వైద్యం అందించడం, కనీస వేతనాలు అమలు చేయడం లో ముందున్నది. ప్రత్యామ్నాయ విధానాలతో దూసుకుపోతున్నది. కాబట్టి మార్క్సిజం ది భవిష్యత్తు. పెట్టుబడిదారీ సమాజానికి సోషిలిజం ప్రత్యామ్నాయమని అర్థమవుతుంది. మార్క్స్ మరణించి 142 ఏళ్ళయినా ప్రపంచమంతా కారల్ మార్క్స్ సిద్ధాంతాలను అధ్యయనం చేస్తున్నది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. బాల్ రెడ్డి, ఏ లక్ష్మి సిపిఎం పట్టణ నాయకులు డి. కురుమయ్య, జి. బాలస్వామి, గంధం గట్టయ్య, నందిమల్ల రాములు, బిసన్న, రత్నయ్య, కృష్ణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ సంబరాలు



తెలకపల్లి మేజర్ న్యూస్ :తెలకపల్లిమండల కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీలోనిహోలీ సంబరాలు అంబారా నంటాయి. శుక్రవారం హోలీ పండుగ ను పురస్కరించుకుని తెల్లవారుజామునుండే చిన్నారులు, మహిళలు చిన్న పెద్ద అనే తేడా లేకుండా హోలీ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు కలర్లు జల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు, మహిళలు ఆయా కాలనీలలో డీజే బాక్స్ లు పెట్టుకుని బతుకమ్మ ఆడుకుంటూ ఆనందోత్సవంతో హోలీ పండుగను జరుపుకున్నారు, అదేవిధంగా వివిధ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి హోలీ పండుగ ను జరుపుకున్నారు, రంగురంగుల కలర్లతో పట్టణ ప్రజలంతా హోలీ సంబరాల్లో మునిగి తేలారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ మహిళలు పెద్దలు హోలీ సంబరాలు జరుపుకున్నారు.

# ఘనంగా హోలీ సంబరాలు



నవాబుపేట్ మేజర్ న్యూస్:ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు హోలీ పండుగ జరుపుకుంటారు.ఈపండుగకు ముందు రోజు రాత్రి కామదహన కార్యక్రమం నిర్వహిస్తారు.శుక్రవారం తెల్లవారుజాము నుంచే మండల పరిధిలోని అన్ని గ్రామాలలో హోలీ సంబరాలు అంబరాని తాకేలా,మొదలయ్యాయి,యువకులు,విద్యార్థులు,మహిళలు,నాయకులు,కొన్ని గ్రామాలలో ఉపాధి పని కార్మికులు,ఈ పండుగను స్నేహితులు,కుటుంబ సభ్యులతో చిన్న పెద్ద తేడా లేకుండా,వివిధ రంగులతో ఒకరికొకరు రంగులు చల్లుకుని,బ్యాండ్,డప్పులు,డీజేల మధ్య హరివిల్లుల ఆటలతో,హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ,ఘనంగా జరుపుకున్నారు.

# మద్దిగట్లలో ఘనంగా హోళీ సంబరాలు

## జిల్లా వ్యాప్తంగా రంగుల్లో మునిగి తేలిన యువత చిన్నారులు







పెద్దమందడి మేజర్ న్యూస్ :హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. వనపర్తి జిల్లా వ్యాప్తంగా పండుగను చిన్నా పెద్ద అనే తేడా లేకుండా ఆనందంగా జరుపుకున్నారు. రసాయనిక రంగులకు బదులు పసుపు కుంకుమ తో తయారుచేసిన రంగులను చల్లుకొని హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.. రంగు నీళ్లు చల్లుకుంటూ నృత్యాలు బతుకమ్మలు ఆడుతూ సంబరాల్లో మునిగితేలారు ఉదయం 7 గంటల నుండి రంగులతో వీధులన్నీ కలర్ ఫుల్ గా కనిపించాయి డెక్కులు మ్యూజిక్ లు పెట్టుకుని డాన్సులు చేస్తూ రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు. చిన్నారులు యువతీ యువకులు కేరింతలు కొడుతూ రోడ్లపై తిరుగుతూ స్నేహితులకు కలర్ లు వేస్తూ ఉత్సవాలను ఆనందంగా జరుపుకున్నారు...జిల్లా లో చిన్నారులు హోలీ ఉత్సవాలను కలర్ ఫుల్ గా ఎంజాయ్ చేశారు చిన్నారులు సహజ రంగులు చల్లుకొని స్నేహపూరిత వాతావరణంలో హోలీ సంబరాలను ఎంజాయ్ చేశారు పెద్దమందడి మండలం లోని అన్ని గ్రామాల్లో మరియు మద్దిగట్ల గ్రామంలో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హోళీ సంబరాలను జరుపుకున్నారు యువత అంతా ఒకే దగ్గరికి చేరుకొని రంగులు చల్లుకొని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు యువత కలయికతో గ్రామంలో పండుగ వాతావరణం చోటుచేసుకుంది.

# గుండే పోటుతో యువ రైతు మృతి

## గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు



దామరగిద్ద మేజర్ న్యూస్ :మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామములో విషాద సంఘటన చోటు చేసుకుంది.గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కొత్త మాలే మాణిక్యప్ప (35) శుక్రవారం మధ్యాహ్నం తన వ్యవసాయ పొలంలో పనులు చేస్తుండగా ఒక్క సారి హార్ట్ స్ట్రోక్ రావడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషాద సంఘటనతో తో గ్రామంలో ఒక్కసారి తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.అతి చిన్న వయస్సులో మృతి చెందడం జిర్ణించుకోలేని విషయమంటూ తోటి మిత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతునికి ఇద్దరు కుమారులు మహేష్ ,గణేష్ ఉన్నారు.ప్రస్తుతం ఇద్దరు నారాయణ పేట శ్రీసాయి ఇంగ్లీషు మీడియం స్కూల్లో చదువుతున్నారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నేడు బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్న హనుమంతు



మక్తల్ మేజర్ న్యూస్ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలు రైతులు వివిధ వర్గాల వారు ఎదుర్కొంటున్న సమస్యలపై నిలదీసిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నేడు ఉదయం 9 గంటలకు ఉంటుందని బిఅర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు,మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు, మాజీ జడ్పీటీసీ లు,మాజీ ఎంపీపీ లు,మాజీ ఎంపీటీసీ లు, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు,మాజీ సర్పంచ్ లు,మాజీ సింగిల్విండో ఛైర్మన్లు,డైరెక్టర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్న హనుమంతు కోరారు.

# హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని యాదాద్రి లక్ష్మీ నరసింహా స్వామివారిని దర్శించుకున్న యువకులు



దామరగిద్ద మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చాకల్ వాని పల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు రంగుల కేళి ఆనందాల హేలీ,హోలీ పండుగ సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్నారు.అందరూ ఆనందంగా ఉండాలని,భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని వారు పేర్కొన్నారు. అలాగే కన్నుల పండువగా నిర్మించిన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో డా:రాజశేఖర్,సూర్య రిపోర్టర్ వెంకటేష్ యాదవ్,ఏ ఎల్ ఎం శాంత్ కుమార్ ,గోపాలకృష్ణహిందు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కొడంగల్ అగ్నిమాపక కేంద్రం అధికారి పి.ప్రభాకర్**



కొడంగల్, మార్చి 14 (మేజర్ న్యూస్): అగ్ని ప్రమాదాల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కొడంగల్ అగ్నిమాపక కేంద్రం అధికారి పి.ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేసవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాలు సంభవిస్తే వాటిని ఆర్పే ప్రయత్నం చేస్తూ డయల్ 101, 100 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. వేసవి ఎండలు భగ్గుమంటుండటం తో ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వ్యాపార, వాణిజ్య ప్రదేశాల్లో, ఇళ్లలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. పొలాల్లో పంటలు చేతికొచ్చిన తర్వాత మిగిలిన చెత్తకు రైతులు మంటలు పెట్టడం సర్వసాధారణమే అయినా.. మంటలు పూర్తయ్యే వరకు అక్కడే ఉండటంతో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. వేసవిలో అధికంగా విద్యుత్ వినియోగం ఉండటంతో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, ప్రమాదాలు జరగకుండా ముందుగానే విద్యుత్ తీగలు, స్విచ్ బోర్డులు సరిగా ఉన్నాయా లేదా చెక్ చేసుకోవాలన్నారు. ఇళ్లలో వినియోగించే ఎల్‌పీజీ గ్యాస్ పట్ల అప్రమత్తత అవసరమని, వంట చేయడం పూర్తయిన తర్వాత సిలిండర్ రెగ్యులేటర్‌ను ఆఫ్ చేయాలన్నారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన

# జగదీశ్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలి

**• పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి**



జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న కాంగ్రెస్‌నాయకులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 14)ః స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీలో తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్‌పై టిఆర్ఎస్ శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నట్లుతెలిపారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డిని శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశాడు. కెసిఆర్ నిరంకుశత్వానికి నిన్న అసెంబ్లీలో జరిగిన సంఘటన ఒక నిదర్శనమని తెలంగాణ ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తున్నారని సరైన సమయంలో టిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం నేర్పిస్తారని ఇలాంటి సంఘటనలు ఇకపై జరుగుతే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ఏఐసీసీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జార్ఖండ్ కాంగ్రెస్ వ్యవహారాల వార్ ఇంచార్జ్ కె. సంతోష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ వి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు అనంత రెడ్డి, మా ఎంపీపీ నరసింహులు, చిగుళ్లపల్లి రమేష్, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ సంబరాలు



హోలీ సంబరాల్లో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, యువకులు



మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ నివాసంలో హోలీ సంబరాల్లో చిన్నారులు

కొడంగల్, మార్చి 14 (మేజర్‌న్యూస్): హోలీ సంబరాలను కొడంగల్ పట్టణంతో మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పాత కొడంగల్ తండాలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్, యువకులు కిషోర్, శివ, ప్రకాశ్, వెంకటేశ్, గౌతమ్, అరుణ్ తదితరులు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ వాణిశ్రీ యాదవ్ చిన్నారులు, యువకులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్‌లో హోలీ సంబరాల్లో మహిళలు, చిన్నారులు, యువకులు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



గాంధీ నగర్‌లో హోలీ సంబరాల్లో మహిళలు, చిన్నారులు, యువకులు

# ఓంకారేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు



పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న భక్తులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 14): పౌర్ణమి పురస్కరించుకొని కుల్కచర్ల మండల కేంద్రంలోని శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ఉదయం నుండే అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు కాశయ్య, బిక్షపతి, మణికంఠ మాట్లాడుతూ... ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజు అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిన వారు తెలిపారు.

# రంగుల కేళి హెూలీ...

**పిర్జాదిగూడ నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్**



హెూలీ వేడుకల్లో పాల్గొన్న మహిళలు



మేడిపల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 14):సప్తవర్ణాల కేలి రంగుల హెూలీ అని పీర్జాది గూడ నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత బద్రునా యక్ అన్నారు. మేడిపల్లి జంట కార్పొరేషన్ల పరిధిలో హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. హెూలీ సంబరాల్లో భాగంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో పాటు నృత్యాలు చేశారు. అనంతరం శ్రీలత బద్రునాయక్ మాట్లాడుతూ అన్యోన్యత ఆప్యాయతలతో చిన్న పెద్ద తారతమ్యాలు లేకుండా జరుపుకునే ఏకైక పండుగ హెూలీ అని అన్నారు. మొగలిపూల రంగులతో హెూలీ వేడుకలు జరుపుకోవడంతో అందరి జీవితాలు కూడా రంగులమయం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి ఘనంగా హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ నగర్, పంచవటి కాలనీ,సాయి నగర్ తదితర కాలనీల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# తాండూరు ఘనంగా హెూలీ సంబరాలు

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మార్చి 14 :- తాండూరు మండల పరిధిలోని గౌతాపూర్,చేంగోల్ అల్లాపూర్, కోట బాస్ పల్లి మిట్టబాస్పల్లితో పాటు వివిధ గ్రామాలలో గురువారం ఘనంగా హెూలీ సంబరాలు నిర్వహించారు ఉదయం సుఖసంతోషాలతో పిల్లలతో హెూలీ రంగులు పూసుకుంటూ సంతోషం వ్యక్తం చేసుకున్నారు ఉదయం నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రంగులతో గల్లి గల్లి తిరుగుతూ యువకులు సంబరాలు నిర్వహించుకు న్నారు ఒకరికొకరు రంగులు పూసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు రసాయన రంగులతో హెూలీ ఆడితే అనారోగ్యాల పాలు అవుతారని రసాయన రంగులు వాడకుండా కృత్రిమంగా రంగులు వాడి సంతోషంగా హెూలీని జరుపుకున్నారు



# ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో సహాయక చర్యల పురోగతిపై సమీక్ష

▶▶ టన్నెల్‌లో 21వ రోజు నిరంతరాయంగా కొనసాగుతున్న సహాయక చర్యలు ▶▶ వాక్యూమ్ ట్యాంకు ద్వారా గంటకు 620 క్యూబిక్ మీటర్ల బురద బయటికి ▶▶ డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్







అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్: సహాయక బృందాల ఉన్నతాధికారులతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ టన్నెల్ లోపల సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు ఆటానమస్ హైడ్రాలిక్ పవర్డు రోబోకు అనుసంధానంగా ప్రత్యేకమైన యంత్రాలను ఉపయోగించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో 30 హెచ్పీ సామర్థ్యం గల లిక్విడ్ రింగ్ వాక్యూమ్ పంపు, వాక్యూమ్ ట్యాంకుతో కూడిన మెషిన్ ను సమర్ధవంతమైన సహాయక చర్యల కోసం పంపినట్లు వెల్లడించారు. ఈ యంత్రాలు మట్టిని త్వరగా తొలగించేందుకు టన్నెల్ లోపల పనులను వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు మాన్యువల్ డిగ్గింగ్ కు బదులుగా ఆటానమస్ హైడ్రాలిక్ పవర్డు రోబోను వినియోగిస్తున్నారని, ఇది అధునాతన సాంకేతికతతో టన్నెల్ లోపల డిగ్గింగ్ ప్రక్రియను నిర్వహిస్తుందని తెలిపారు., డిగ్గింగ్ ప్రక్రియలో ఏర్పడే మట్టిని వేగంగా బయటకు తీయడానికి ఈ ప్రక్రియను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వాక్యూమ్ ట్యాంకు ద్వారా వచ్చిన మట్టిని గంటకు 620 క్యూబిక్ మీటర్ల బురదతో కూడిన మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలించవచ్చని వివరించారు అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానం గల యంత్రాల వినియోగం ద్వారా సహాయక చర్యలను మరింత సమర్థంగా, వేగంగా పూర్తి చేయడానికి సహాయపడుతుందని తెలిపారు ఆర్మీ,సింగరేణి మైన్స్ రెస్క్యూ టీమ్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, ర్యాట్ మైనర్స్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైడ్రా,అన్వి రోబోటిక్స్,దక్షిణ మధ్య రైల్వే, బృందాలు, సహాయక చర్యలలో పాల్గొంటున్నట్లు వివరించారు.

# గద్వాలలో బిఆర్ఎస్ నాయకుల నిరసన

▶▶ స్పష్టమైన కారణం లేకుండా జగదీష్ రెడ్డి ని సస్పెండ్ చేయడం హేయమైనా చర్య ▶▶ కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం ను అడ్డుకున్న పోలీసులు.



గద్వాల మేజర్ న్యూస్ మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసినందుకు,కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక వైఖరికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గద్వాల నియోజకవర్గం పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వము దిష్టిబొమ్మను దహనం చేసే కార్యక్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. అంతకు ముందు, అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి,బాసు హనుమంతు నాయుడు పూల మాల,వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.

పోలీసులు నిరసనకు అనుమతి ఇవ్వకుండా మాకు అడ్డుపడ్డారు అని అన్నారు..'పేరుకేమో ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకొంటూ ప్రజల తరఫున మాట్లాడే మా పార్టీ సభ్యుల గొంతు నొక్కడం ఏమిటి' అని ప్రశ్నించారు.తెలంగాణ శాసనసభలో ప్రజాస్వామ విలువలకు పాతరేస్తూ నిరాధార ఆరోపణలతో బీఆర్ఎస్ శాసన సభ్యుడు జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయటం దారుణమని ఆగ్రహం వ్యక్తంచేశారు. అనని మాటలు అన్నట్టు ఆరోపించి అబద్ధాల ఆధారంగానే జగదీశ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసిందని మండిపడ్డారు. బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉంటే కాంట్రాక్టులు,కమీషన్లు,ఢిల్లీకి పంపుతున్న మూటల విషయాలు ప్రజలకు తెలుస్తాయనే భయంతోనే తమ పార్టీ ఎమ్మెల్యేల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని దెప్పిపొడిచారు.పథకం ప్రకారమే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ అని విమర్శించారు. 'ప్రశ్నిస్తే కేసులు,అక్రమ అరెస్టులు,సభలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే గొంతు నొక్కటం,సస్పెండ్ చేయటం ఇదేనా ప్రజా పాలన?' అని నిలదీశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు మోనేష్, బీచుపల్లి, శ్రీరాములు,గంజిపేట రాజు, తిరుమలేష్, తిమ్మప్ప గౌడ్,ముని మౌర్య,గోవర్ధన్,ఆటో ముక్బాల్, వసుంధర, రమేష్,వీరేష్ గౌడ్,గంగాధర్, చిన్న, వెంకటేష్, జమాన్నబతకన్నా, ఇమ్మనేయులు,ఆంజనేయులు,అనిల్,సురేందర్,కావేష్ మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సంతోషల హరివిల్లు ఇంటింటా హెూలీ సందడి





ధన్వాడ మేజర్ న్యూస్ :ధన్వాడ మండల కేంద్రంలో యువత పెద్దలు హెూలీ పండుగతో రంగుల్లో మునిగి తేలిన యువతి యువకులు వయసుతో సంబంధం లేకుండా ఉత్సాహంగా గంతులేశారు. ఒకరిపై ఒక రంగులు చల్లుకుంటూ ఆనందం లో మునిగితేలారు. కొంతమంది యువకులు డాన్స్ తో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా గువ్వలపల్లి కొండన్న మాట్లాడుతూ హెూలీ మన భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు లోతుగా పాతుకపోయిన శక్తివంతమైన పండగని చెడుపై మంచి విజయం సాధించిన రోజు అని ప్రజలు ప్రజలు ఉత్సాహంగా ఆనందంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాకం వీరేష్. గొల్ల మధుసూదన్. రామకృష్ణ. జట్రం రవి.కెంచే శ్రీనివాసులు. హర్షధ్.శివకుమార్.పవన్.నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు




నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని చౌక్ బజార్లో అంగరంగ వైభవంగా మొట్టమొదటిసారిగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భరతమాత పూజ చేసి హెూలీ వేడుకలను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాంబాబు ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార్యవాహ మేడం ప్రభాకర్ రాష్ట్ర బిజెపి నాయకులు నామాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ జిల్లా బిజెపి అధ్యక్షులు సత్య యాదవ్ విద్యాపీఠం సంకుల ప్రముఖ్ కుంటి ఎల్లప్ప జిల్లా అధ్యక్షులు వడ్ల శ్రవణ్ కుమార్ విశ్వహిందూ పరిషత్ పట్టణ ప్రధాన కార్యదర్శి కడ్డాసు ప్రవీణ్ కుమార్,లతో పాటు సురేఖ రాంబాబు, వరలక్ష్మి నారాయణరెడ్డి మేడం ప్రభాకర్, బుసమొల్లనర్సిరెడ్డి, ఏడికి తదితరులు పాల్గొని హెూలీఆటలకే రంగులు అద్దారు.

## తెలుగు గోవిందమ్మ పార్టీవ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



ధరూర్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో రఘువర్ధన్ మాతృమూర్తి తెలుగు గొవిందమ్మ పరమాపదించారు ఈ విషయం తెలిసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ధరూర్ గ్రామంలోని స్వగృహానికి వెళ్లి మృత దేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట భాస్కర్, మాజీ సర్పంచ్ రఘురెడ్డి హెూటల్ హనుమంతు, దౌలు, రామకృష్ణ, వెంకట్రాములు, తిమ్ములు, పరశారాముడు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.